# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 2022
## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - 1
## పార్టు - ఎ & బి

తరగతి : 9 ] (గరిష్ఠమార్కులు : 40) [ సమయం : 2.45 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి మరియు వ్యాసరూప ప్రశ్నలకు అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 30 ] **పార్ట్ - ఎ** [ సమయం : 2 గం॥లు

## I. అవగాహన - ప్రతిస్పందన : (12 మార్కులు)

1. ఈ కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. 1X4=4 మా ॥

అక్కట! లాంతులైనc బగతైనను జంపన కోరనేల? యొం
డొక్క తెలుంగు లేదె ? యది యొప్పదె? బంధు సుహృజ్జనంబు లా
దిక్కున నున్నవారు, గణుతింపక సంపదకై వధించి దూ
ఱెక్కుట దోషమందుటను నీ దురవస్థల కోర్వవచ్చునే?

(లేదా)

పవి పుష్పంబగు, నగ్నిమంచగు,నకూపారంబు భూమీస్థలం
బవు, శత్రుం డతిమిత్రుcడౌ, విషము దివ్యాహారమౌ నెన్నcగా
నవనీమండలి లోపలన్ శివశివే త్యాభాషణోల్లాసికిన్
శివ! నీ నామము సర్వవశ్యకరమౌ! శ్రీకాళహస్తీశ్వరా!

[ Turn Over

2. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి. 1×4=4 మా ॥

ఆ దుర్యోధనుఁడంత ..............................................

..............................................

..............................................

..............................................నేము౦ బొంది శ్రీనొందినన్.

(లేదా)

కోరికతో ధనాఢ్యుడని ..............................................

..............................................

..............................................

..............................................శ్రీకర రాజశేఖరా!

క్రింది అపరిచిత గద్యభాగాన్ని చదివి ప్రశ్నలకు తగు సమాధానాలు రాయండి. 4×1=4

నేను రామనాథపురంలో హైస్కూల్లో స్థిరపడగానే నాలోని పదిహేనేళ్ళ జిజ్ఞాసువు మేల్కొన్నాడు. తన ముందు పరచుకొని ఉన్న జీవితావకాశాల గురించీ ప్రత్యామ్నాయాల గురించీ ఇదమిత్థంగా ఏమీ తెలుసుకోలేని ఒక నవ ఔత్సాహికుడికి నా ఉపాధ్యాయుడు ఇయదురై సోలోమోన్ ఆదర్శపథ నిర్దేశకుడయ్యాడు. తన ఉదార విశాల దృక్పథంతో ఆయన తన తరగతి గదిలోని విద్యార్థుల్ని ఉత్సాహపరిచేవాడు. 'మందబుద్ధి శిష్యుడు ఉత్తమగురువు నుంచి నేర్చుకోగలిగిన దానికన్నా ఉత్తమ విద్యార్థి చెడ్డ ఉపాధ్యాయుని నుంచి కూడా ఎక్కువ నేర్చుకోగల' డనే వాడాయన.

ప్రశ్నలు:

3. కలాంకు మార్గ దర్శకుడెవరు?
4. జిజ్ఞాసి అని ఎవరినంటాము?
5. ఉత్తమ విద్యార్థి లక్షణమేమిటి?
6. పై పేరాననుసరించి అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

## II. స్వీయరచన : (18 మార్కులు)

ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 4×2=8 మా ॥

7. ప్రేరణ పాఠ్యాంశానికి సంబంధించిన ఆత్మకథ ప్రక్రియ రాయండి.
8. దాశరథి శతక కర్త గూర్చి రాయండి.

[ Contd... 3rd

9. మాట్లాడే విధానం అంటే ఏమిటి? కార్యసాధకుని లక్షణాలేవి?

10. మనిషికి నిజమైన సౌందర్యమేమిటి?

**ఈ క్రింది వాటిలో ప్రతి విభాగం నుండి ఒక ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో సమాధానములు రాయండి.** **2×5=10 మా ॥**

11. మంచి విద్యార్థికి ఉండవలసిన లక్షణాలు, ఉండకూడని లక్షణాలు సొంతమాటల్లో రాయండి.

**(లేదా)**

ధర్మరాజు శ్రీకృష్ణుని రాయబారానికి పంపుతూ తన శాంతి సందేశాన్ని ఏ విధంగా చెప్పాడో మీ సొంతమాటల్లో రాయండి.

12. స్త్రీల చైతన్యాన్ని గూర్చి సరోజినీదేవి ఉపన్యాసంలోని ముఖ్యాంశాలను సంక్షిప్తంగా రాయండి.

**(లేదా)**

కలాం తన ఆశయ సాధనలో ఎలా కృతకృత్యుడయ్యాడో మీ సొంత మాటల్లో రాయండి.

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 2022
## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - 1
### పార్టు - బి

తరగతి : 9 ] (గరిష్ఠమార్కులు: 10) [ సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 6 | 7 - 12 | 13 - 32 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ........................................................ క్రమ సంఖ్య : ........................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

## III. భాషాంశాలు : (10 మార్కులు)

క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాన్ని కుండలీకరణంలో గుర్తించండి. 20×½ = 10

13. ధరిత్రి పుత్రిక సీత (గీత గీసిన పదానికి అర్థం రాయండి) [ ]
ఎ) భూమి బి) నింగి సి) దశరథుడు డి) కౌసల్య

14. సుస్మితకు డాక్టరుగా ఎదగాలని ఆకాంక్ష (గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి) [ ]
ఎ) ఆకాశం బి) భావన సి) కోరిక డి) అభిప్రాయం

15. అనేకులు మన కవులు తమ కావ్యాల్లో చంద్రికలను వర్ణించారు
(గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి) [ ]
ఎ) వెన్నెల-వన్నె బి) వెన్నెల-కౌముది సి) కౌముది-ముదిమి డి) వన్నెలు-చిన్నెలు

16. కష్టాల్లో ఉన్న వారి పట్ల దయ కలిగి ఉండాలి. వారి పట్ల జాలి తోనైనా సాయం చేయాలి
(గీత గీసిన పదాలకు సరియైన పర్యాయపదాన్ని గుర్తించండి) [ ]
ఎ) అనిశం బి) కరుణ సి) కాఠిన్యం డి) క్రౌర్యం

[ Turn Over

17. మూడు అడుగుల దూరం లో కనిపించిన ఏనుగు ను చూసి భయపడ్డాడు [ ]
(గీత గీసిన పదానికి తగిన నానార్థ పదాన్ని గుర్తించండి)
ఎ) హస్తి బి) కపి సి) గజము డి) పంచాస్యం

18. లక్ష్మి తిన్న ఫలం తియ్యగా ఉంది. [ ]
(గీత గీసిన పదానికి తగిన నానార్థ పదాన్ని గుర్తించండి)
ఎ) పండు-కాయ బి) పండు-పిండె సి) పిండె-కాయ డి) పండు-ప్రయోజనం

19. అరణ్యవాసం పూర్తి చేసుకున్న దాశరథి రాజ్యాధికారం చేపట్టాడు
(గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించండి) [ ]
ఎ) దశరథుని కుమారుడు బి) దశరథుని సోదరుడు
సి) దశరథుని బాంధవుడు డి) దశరథుని ఆప్తుడు

20. మధువును సేకరించడం వ్రతంగా కల్గినది (సరియైన వ్యుత్పత్త్యర్థం గుర్తించండి) [ ]
ఎ) మధుకరం బి) మధువ్రతం సి) మధువు డి) మాధవుడు

21. ఆకాశం మేఘావృతమై ఉంది (గీతగీసిన పదానికి వికృతిని గుర్తించండి.) [ ]
ఎ) నింగి బి) ఆకషం సి) ఆకసం డి) వికాసం

22. భావి జీవితాన్ని తీర్చిదిద్దేది విద్దె యే సుమా!
(గీతగీసిన పదానికి ప్రకృతిని గుర్తించండి.) [ ]
ఎ) వైద్యం బి) విద్దు సి) చదువు డి) విద్య

23. ఓ సర్వేశ్వరా నీ కృపను చూపించు (గీత గీసిన పదానికి సంధి పేరు రాయండి) [ ]
ఎ) సవర్ణదీర్ఘ సంధి బి) జశ్త్వ సంధి సి) గుణ సంధి డి) వృద్ధి సంధి

24. కరోనా అంటే అందరూ భయపడు అవసరం లేదు [ ]
(గీత గీసిన పదాన్ని విడదీసి సంధి పదాలు గుర్తించి రాయండి )
ఎ) భయం + పడు బి) భయ + పడు
సి) భ + యపడు డి) భయము + పడు

[ Contd... 3rd

25. <u>పుణ్యభూమి</u> నాదేశం సదాస్మరించతగినది [ ]

(గీత గీసిన ఏ సమాసమో గుర్తించి రాయండి)

ఎ) ఉపమాన పూర్వపద కర్మధారయబి) విశేషణ పూర్వపద కర్మధారయ

సి) విశేషణ ఉత్తరపద కర్మధారయ డి) విశేషణ ఉభయపద కర్మధారయ

26. తృతీయ తత్పురుష సమాసానికి ఉదాహరణ గుర్తించండి [ ]

ఎ) కార్యాలోచనము బి) ధనాఢ్యుడు సి) దృఢచిత్తుడు డి) సజ్జనుడు

27. రంగదరాతిభంగ ఖగరాజతురంగవిపత్పరంపరో [ ]

(ఈ పద్యభాగము నందు ఛందస్సు గుర్తించి రాయండి )

ఎ) ఉత్పలమాల బి) చంపకమాల సి) మత్తేభం డి) శార్దూలం

28. <u>మాధవి</u> దయామృత హృదయం కలది [ ]

(గీత గీసిన పదానికి గణం గుర్తించి రాయండి )

ఎ) మ బి) స సి) వ డి) భ

29. శార్దూల పద్య యతి స్థానమెంత [ ]

ఎ) 10 బి) 11 సి) 13 డి) 14

30. ఓ! రాజా నీవే కీర్తిమంతుడవు. చంద్రుడే కాంతిమంతుడు [ ]

(ఇందులోని అలంకారం గుర్తించి రాయండి)

ఎ) ఉపమ బి) స్వభావోక్తి సి) రూపకం డి) దృష్టాంత

31. ఉపమాలంకార లక్షణం గుర్తించండి [ ]

ఎ) ఉపమానమును ఉపమేయంగా ఊహించుట

బి) ఉపమాన ఉపమేయములకు అభేదం చెప్పుట

సి) ఉపమాన ఉపమేయములకు మనోహరమైన పోలికచెప్పుట

డి) ఉన్నదానిని ఎక్కువ చేసి చెప్పుట

32. విష్ణు సహిష్ణు రోచిష్ణు జిష్ణు – [ ]

(ఇందలి అలంకారమును గుర్తించి రాయండి)

ఎ) వృత్త్యనుప్రాస బి) లాటానుప్రాస సి) ఛేకానుప్రాస డి) అంత్యానుప్రాస